సీఆర్‌నగర్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించండి



విశాలాంధ్ర-గుంటూరు : నగర శివారు చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఈ మేరకు గుంటూరు నగరపాలక సంస్థ గ్రీవెన్స్‌లో సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీఆర్ నగర్‌లో రోడ్లు, కాలువలు, డ్రైనేజ్, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నగర నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవనాయక్, బాబు, లక్ష్మి పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలకు విజ్ఞాన్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలను వీక్షించేందుకు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కార్యాలయం సోమవారం తెలియజేసింది. దేశంలోని అన్ని యూనివర్సిటీల్లో ప్రతిభ చూపిన 50 మంది విద్యార్థులకు దేశ ప్రధానమంత్రితో కలిసి రిపబ్లిక్ డే వేడుకలను కర్తవ్యపత్‌లోని ప్రధానమంత్రి బాక్స్ నుంచి చూసే అవకాశం ఉంటుంది. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కేవలం విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని పేర్కొంది. ఎంపికైన విద్యార్థులలో కేశవ్ కుమార్ రాయ్(బీటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ 9.87 సీజీపీఏతో గోల్డ్ మెడల్), మహ్మద్ షమా పర్వీన్(ఎంటెక్‌లోని అన్ని బ్రాంచ్‌లలో కెల్లా ఉత్తమ సీజీపీఏతో గోల్డ్ మెడల్) ఉన్నారని తెలియజేసింది. వారిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

'యువగళం' విజయం సాధించాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని తారకరామానగర్‌లో ముస్లిం పెద్దలతో కలిసి టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నెల 27 నుంచి లోకేష్ నిర్వహించే యువగళం పాదయాత్ర ఘనవిజయం సాధించాలని, ఎలాంటి అడ్డంకులు రాకుండా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ రెడ్డి ఉపయోగించుకున్నారని, తమ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

ఏపీలో దోపిడీ రాజకీయాలు సాగిస్తున్నారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో దోపిడీలతో కాలక్షేప రాజకీయాలను సాగిస్తున్నారని, వీరికి ప్రజా సమస్యల అవగాహన లేకపోవడం దురదృష్టకరమని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఆర్పీసీ)వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. హాస్య వేదికగా ప్రజల హృదయాల్లోకి చేరుకున్న జబర్దస్త్ ప్రోగ్రామ్‌ను మంత్రి రోజా, జనసేన నేత నాగేంద్రబాబు, జబర్దస్ కమెడియన్ ఆదిలు తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. జబర్దస్త్ వేదిక రాజకీయ విమర్శలకు వేదికగా మారుతుందని, నిర్వాహకులు కఠినంగా దృష్టి సారించి వీరిని జబర్దస్త్ షో నుంచి తొలగించి వేదిక పవిత్రను కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జబర్దస్త్ వేదిక వినోదాన్ని పంచాలేగానీ రాజకీయ వేదికలపై వినోదాన్ని అమ్ముకోకూడదని సూచించారు. కొంతమంది చిత్ర పరిశ్రమను అడ్డుపెట్టుకుని వినోదాన్ని, మాఫియా క్రీడగా మార్చుకుంటున్నారని మేడా శ్రీనివాస్ విమర్శించారు.

భారతీయులందరినీ ఏకం చేసిన సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జై హింద్ అనే నినాదంతో భారతీయులందరినీ ఏకం చేసింది సుభాష్ చంద్రబోస్ అని ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కొత్తపేటలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవధానుల హరి మాట్లాడుతూ నేతాజీ క్రమశిక్షణ, దేశభక్తి, సేవాతత్పరతలకు మారుపేరని అన్నారు. అనంతరం అవగాహన యోగా కేంద్రం అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ సరికొత్త ఉత్సాహం, ఉద్వేగం నింపిన సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్యోద్యమంలో నెరపిన భూమిక విలక్షణమైందన్నారు. అవగాహన సంస్థ సభ్యులు, జర్నలిస్ట్ ఎ.భగత్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సుభాష్ చంద్రబోస్ సృష్టించుకున్నారన్నారు. బోస్ విగ్రహ కమిటీ సభ్యులు ఎన్.మల్లేశ్వరరావు, కొండా శివరామిరెడ్డి, నాగేశ్వరరావు, పిం.కొండయ్య పాల్గొన్నారు.
నోట్: ఈ వార్తకు ఆబ్లికేషన్ ఉంది.

పేదల సంక్షేమమే ఏఆర్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-తాడికొండ : పేదల సంక్షేమమే ఆంధ్ర రాష్ట్ర సమితి(ఏఆర్ఎస్) లక్ష్యమని ఏఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలిపారు. నిడుముక్కలలో సోమవారం ఏఆర్ఎస్ రెండవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఏఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. ఏఆర్ఎస్ నాయకులు సిహెచ్ గోపి, చందు, సుబ్బారావు, దావులూరి బాజీ, జి.తిరుపతయ్య, బి.శ్రీనివాసరావు, ఎం.రాంబాబు, చుక్క అరవిందు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల ర్యాలీ జయప్రదం చేయండి..

సీపీఐ, రైతు సంఘం పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీలు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో సోమవారం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్ట దానికి అక్రమంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, రైతులు వేస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమీషన్ సూచన సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రైతుల, కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లు వెనక్కు తీసుకోవాలని, రైతుల మోటర్లకు మీటర్లు వద్దని, అన్ని పంటలకు భీమా పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం, ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులన్నీ కేంద్రమే ఇవ్వాలన్నారు. రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులన్నీ బేషరతుగా ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు నగరంలో జరిగే ట్రాక్టర్ల ర్యాలీలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంజుల విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముప్పాళ్ల శివశంకర రావు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగంలోనే విశాఖ ఉక్కు కొనసాగాలి: అరుణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 25న గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్ర మానికి సంబంధించిన గోడప్రతులను స్థానిక లక్ష్మీపురం లోని వాటర్ హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ విశాఖ ఉక్కు కర్మాగారం అని, దానిని కూడా ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సుమారు 64 మంది ఆనాటి వామపక్ష శాసనసభ్యులు రాజీనామా చేసి, 32 మంది విద్యార్థులు, యువకులు పోరాడి ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా ఏర్పాటు చేసిందని అంతటి గొప్ప చరిత్ర కలిగిన కర్మాగారాన్ని నేడు మోదీ ప్రభుత్వం పోస్కో కంపెనీకి అమ్మాలని చూస్తుందని అది అసాధ్యమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, యువకులు, విద్యార్థులు, మళ్లీ పోరాడి ఉక్కు కర్మాగారాన్ని సాధించుకుంటారని వారన్నారు. ఈ నెల 25వ తేదీన గుంటూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరగనుందని యువకులు, విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ హాకర్స్ యూనియన్ నాయకులు నారాయణ, సురేష్, అంజి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'దిగుమతి సంఘం' నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూనే.. వ్యాపారుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. రైతులు, వ్యాపారులు రెండు కళ్ళుగా జగన్ భావించి సమన్యాయం చేస్తున్నట్లు చెప్పారు. మిర్చియార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన 'ది గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం' నూతన భవన కార్యాలయాన్ని ఏఎంసీ ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యాలయం గతంలో పట్నంబజారులో ఉండేదని, ఫలితంగా రైతులు, వ్యాపారులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొనేవారని తెలిపారు. ఇకపై ఆ పరిస్థితి లేకుండా అందరికీ అందుబాటులో ఉండే రీతిలో నూతన కార్యాలయం ఏర్పాటు శుభపరిణామమన్నారు. చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ఒకే కుటుంబంలా కలిసి మెలసి ఉండే దిగుమతి సంఘం నూతన కార్యవర్గం మరింత చొరవ తీసుకుని మిర్చియార్డు దినదినాభివృద్ధిలో భాగం కావాలని కోరారు. త్వరలోనే దిగుమతి సంఘం కార్యవర్గంతో పాటు మిగిలిన అన్ని సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మిర్చియార్డును ఏవిధంగా మరింత ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై సమగ్రంగా చర్చించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటా మని తెలిపారు. దిగుమతి సంఘం అధ్యక్షుడు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి మాట్లా డుతూ అందరూ చెప్పిన సూచనలు సలహాలను పరిగణనన లోకి తీసుకుని అందరినీ సమన్వ యం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. కార్యక్ర మంలో దిగుమతి సంఘం మాజీ అధ్యక్షుడు కుర్రి సాంబిరెడ్డి, వ్యాపారస్తులు కనక మేడల వేణుగోపాల్, తిమ్మిశెట్టి నారాయణ, కేమార్కు శ్రీనివాసరెడ్డి, కొత్తా రాఘవరావు, మిర్చియార్డు కార్యదర్శి ఐ.శ్రీనివాసరెడ్డి, దిగుమతి సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి రామారావు, కార్యదర్శి దాది నరేంద్రబాబు, సహాయ కార్యదర్శి షేక్ కరీముల్లా, కోశాధికారి కర్పూరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

1998 మెమో రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్సీల మత స్వేచ్ఛను హరిస్తున్న 1998 నాటి మెమోను తక్షణమే రద్దు చేయాలని దళిత, యువజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దళిత, ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఎల్సీ ఆస్తుల పరిరక్షణ సమితి బాధ్యులు కె.ఏబేలు మాట్లాడుతూ 1998 ఫిబ్రవరి 16న చంద్రబాబు ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో రిలీజ్ చేశారని, ఈ మెమోకు చట్టబద్ధత లేదన్నారు. ఈ మెమోతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా ఎస్సీ ఉద్యోగులపై అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. క్రైస్తవ మతాన్ని పాటించే దళితుల హక్కులను కాలరాస్తుందని, ఎస్సీల మత స్వేచ్ఛను హరిస్తుందన్నారు. వాసిమళ్ళ విజయ్ మాట్లాడుతూ ఈ మెమోను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం స్పందనలో వినతిపత్రం అందజేశారు. దళిత ప్రజా సంఘాల నాయకులు నల్లపు నీలాంబరం, కె.జయసుధ, భగత్ సింగ్, జూపూడి శ్రీనివాసరావు, తాడికొండ నరసింహారావు, మరియదాసు, పి.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేగల ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోరంట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జీ నానితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఈ నెల 27 నుంచి లోకేష్ చేప ట్టబోయే యువగళం పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ఒక సాహసయాత్ర కాబోతోందని, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ఎదుర్కోవాలంటే లోకేష్ పాదయాత్ర అవసరమన్నారు. రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజలు లోకేష్ పాదయాత్ర కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. కోవెలమూడి నాని మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జి నజీర్, దాసరి రాజమాస్టార్, కార్పొరేటర్ బాలాజీ, ముత్తినేని రాజేష్, షేక్ ఫిరోజ్, గంటసాల శేఖర్, తడివాక సుబ్బారావు, రావిపాటి సాయి, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ ప్రభంజనాన్ని ఆపలేరు



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ఎన్ని చీకటి జీవోలు తెచ్చిన నారా లోకేష్ యువ ప్రభంజనాన్ని ఆపలేరని గుంటూరు పశ్చిమ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని), గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. నారా లోకేష్ 40వ జన్మదినం సందర్భంగా సాయికృష్ణ ఆధ్వర్యంలో కోవెలమూడి రవీంద్ర నాని ముఖ్య అతిథిగా డివిజన్ టీడీపీ అధ్యక్షులు మానం శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, టీఎన్ టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్‌లతో కలిసి బృందావన్ గార్డెన్స్‌లోనిని అందుల దివ్యంగుల వసతి గృహంలో కేకు కటింగ్ అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంధ విద్యార్థులతో కేకు కోసిన అనంతరం లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తితో తండ్రి చంద్రన్న లాగా భావితరా లకు ఆదర్శ నాయకుడిగా అవ్వాలని ఆకాంక్షించారు.

అర్జీలు రీ ఓపెన్ అయితే అధికారులదే బాధ్యత: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్పందనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కరించిన తరువాత రీ ఓపెన్ అయితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, డిప్యూటీ కలెక్టర్ లలిత, డీఆర్వో చంద్రశేఖర రావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 167 ఫిర్యాదులు అందా యని, వాటిని అధికారులకు పంపామని, నిర్దిష్ట గడువు లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా అధికారులతో స్పందన అర్జీలపై, గణతంత్ర దినోత్సవం, నేషనల్ ఓటర్స్ డే, కోర్టు కేసుల పరిష్కారంపై సమీక్షించారు. స్పందన ఫిర్యాదులు, కోర్టు కేసులు, రీ సర్వే, పాఠశాలల నాడు-నేడు, గ్రామ/వార్డు సచివాలయాలు, హౌసింగ్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమస్యల పరిష్కారానికి కమాండ్ కంట్రోల్ అండ్ కో ఆర్డినేషన్ కమిటీని కలక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు పొంది పది సంవత్సరాలు అయిన వారు ఖచ్చితంగా ఆధార్ అప్డేషన్ చేసుకోవడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. జనవరి 25వ తేదీ నేషనల్ ఓటర్స్ డే, నేషనల్ టూరిజం డే సందర్భంగా జిల్లా స్థాయిలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖ లు సమన్వయంతో పటిష్ఠ ప్రణాళికతో కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, మెప్మా పీడీ వెంకట నారాయణ, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారిణి శైలజ, డీపీవో కేశవరెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ నిర్మల, డీఎంహెచ్ఓ డా.హనుమంత రావు, డీటీసీ షేక్ కరీం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పొన్నెకల్లులో కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు గ్రామంలో సోమవారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ప్రాధాన్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, మండల అధ్యక్షులు భూశెట్టి వెంకటేశ్వర రావు, కాకుమాను పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

చిరస్మరణీయులు నేతాజీ సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-గుంటూరు : భారత స్వాతంత్ర్య పోరాట వీరుడిగా, నాయకుడుగా, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడుగా, భారత జాతీయ సైన్యాధినేతగా భారత స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఆయన ప్రజలందరీ హృదయాల్లో చిరస్మరణీయులుగా ఉన్నారని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సోమవారం కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)లో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ఒకవైపు మహాత్మా గాంధీ మొదలైన నాయకులు అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే, సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి నిరంతరం పోరాడిన గొప్ప త్యాగమూర్తి అన్నారు. ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం, అంగన్ వాడీ టీచర్ పి.ఎస్తేరు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి సీకే హైస్కూల్ మైదానంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ కేక్‌ను టీడీపీ నాయకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్ధయ్య, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు క్రీడాభిమానులు మధ్య నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సిందూరం చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరం నుంచి మరో యువకుడు... సిందూరం చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమలో అరంగేట్రం చేస్తున్నాడు. ఈనెల 26వ తేదీన విడుదలయ్యే సిందూరం చిత్ర ప్రమోషన్ కార్యక్రమం గుంటూరులో సోమవారం జరిగింది. వివరాలను... హీరో ధర్మ మిత్రుడు ప్రవీణ్ నాయుడు స్థానిక ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అనంతరం సినిమా పోస్టర్‌ను విడుదల చేశారు. లైట్‌లైన్ స్టూడియోస్ బ్యానర్‌లో శ్యాం తుమ్మలపల్లి దర్శకత్వంలో వర్ధమాన నటుడు ధర్మ హీరోగా ఈ సినిమా ద్వారా తెలుగుపేక్షకులకు పరిచయం అవుతున్నారని వెల్లడించారు. కొత్తదనాన్ని ఎప్పుడు కోరుకునే తెలుగు ప్రజలు హీరోగా ధర్మను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నూనె పవన్ తేజ, షేక్ కరీం, కళ్యాణ్, సాయి, విజయ్ కృష్ణ, రాజు, భార్గవ్, షరీఫ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవశకానికి నాంది లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర చరిత్రలో నవశకానికి నాంది లోకేష్ యువగళం పాదయాత్ర అని తాడికొండ టీడీపీ నాయకులు తోకల రాజ వర్ధన్ రావు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తోకల రాజవర్ధన్ రావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అమరావతి రోడ్డులో గల బండ్లమూడి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రాయపాటి సాయి కృష్ణ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన 40 కేజీల బారి కేక్‌ను కట్ చేసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రావు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు ఈ సందర్భంగా అన్నారు. తన కొడుకుకు టికెట్ అడుగుతున్నామని, టీడీపీ అధినేత చంద్రబాబు ఎక్కడ సీటు ఇస్తే అక్కడ తన కుమారుడు పోటీ చేస్తారని చెప్పారు. తాడికొండ సీటు తోకల రాజవర్ధన్ రావుకేనని, తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా ఆయన గెలుస్తారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో పొత్తు ఉంటే మంచిదేనని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఘనంగా 75వ ఆర్మీ డే..

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని మొవ్వా గార్డెన్‌లో పొన్నూరు ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం 75వ ఆర్మీ డే మూడవ రేసింగ్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు. ముందుగా ఆర్మీ డే చిహ్నానికి పువ్వులు చల్లి ఘనంగా వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమానికి ఏపీ రాజ్య సైనిక్ బోర్డ్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉమ్మారెడ్డి మాట్లాడుతూ దేశ భద్రతకు తమ ప్రాణాలు అర్పించి కోట్లాదిమంది ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తున్న సైనికులకు ముందుగా జైహింద్ తెలిపారు. మహిళలు, పురుషులు తప్పనిసరిగా దేశ రక్షణలో కొంతకాలం పనిచేసి గౌరవాన్ని నిలపాలని సూచించారు. పొన్నూరు ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపి సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ఆర్మీ సైనికులు దేశ సరిహద్దుల్లో 75 సంవత్సరాల నుంచి విధులు నిర్వహించి దేశ రక్షణకు కవచంలా ఉండటం భారతీయుల అదృష్టమని పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశం సైనిక బలం సత్తా చాటిన సైనికులకు ఆయన అభినందనలు తెలిపారు. సైన్యంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన ప్రతి సైనికుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పరిష్కరించుకొని ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులకు వివిధ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎయిర్ వైస్ మార్షల్ ఎస్ఎం సుభాని,(ఎన్ ఈ ఎక్స్ సి సి చైర్మన్ న్యూఢిల్లీ) లింగాల జగన్ రెడ్డి, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గంగా షీలా, ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 90/2022

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman - **Disputant**
Vs.
MR.P.VENKAT & OTHERS - Opponents
Opponent No 2. Mr.Pasupuleti Nagaraju, S/o.P. Venkateswara Rao, Aged 37 Years, Prop:M/s. Vinayaka Tiles, D.No. 15-8-187, Nandivelugu Road, Old Guntur, Guntur
Opponent No 4. Mr.Neelakantam Suresh, S/o.N.Venkateswara Rao, Aged 41 Years, Prop:M/s. Sri Vigneshwara Sanitary Ware, Beside Yashodha Food Court, Main Road Housing Board Colony, Guntur. Residing at D.No.63/11/1754/2, 11th Line Balaji Nagar, Old Guntur, Guntur.
Please take notice that the above Dispute is filed against **Opp.No.4 & 5** of you and Three others for recovery of **Rs. 5,93,884/- (Rupees five lakhs ninety three thousand and eight hundred eighty four only)** and the same is posted on **21.02.2023** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur **at 10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.
(By the order of the Deputy Registrar of Chits)
M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds
(Andhra) Pvt. Ltd., Guntur
Rep. by its Branch Manager

పాస్‌పోర్ట్ పోయినది
గుంటూరు సిటి, అశోక్‌నగర్ 2వ లైను, డోరు నెం.5-79-15/1రు కాపురస్తులు కంచర్ల ఆంజనేయులు గారి కుమారుడు **కంచర్ల అమర్** (సెల్ : 8331010810) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**Z6115720** ఒరిజినల్‌ను **ది.10-01-2023**న నా ఇంటి వద్ద నుండి చంద్రమౌళినగర్‌లోని పాస్‌పోర్ట్ ఆఫీసు వద్దకు బైకుపై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 91/2022

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds(Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman - **Disputant**
Vs.
MRS.K.USHA RANI & OTHERS - Opponents
Opponent No 4. Mr.Galam Bhaskara Rao, S/o.G. Venkateswarlu, Residing at F.No.4, "C" Block, Venkata Ramana Estate, Main Road, 4th Lane Vidya Nagar, Guntur.
Please take notice that the above Dispute is filed against Opp.No.2 of you and Four others for recovery of **Rs. 2,42,708/- (Rupees two lakhs forty two thousand and seven hundred eight only)** and the same is posted on **21.02.2023** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur **at 10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.
(By the order of the Deputy Registrar of Chits)
M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Guntur
Rep. by its Branch Manager

పాస్‌పోర్ట్ పోయినది
గుంటూరు సిటి, ఏటి అగ్రహారం 8వ లైను, డోరు నెం.26-34-54/2ఎ కాపురస్తులు **గోసు గుంట్ల వెంకటేశ్వర్లు** గారి కుమారుడు **గోసు గుంట్ల సుదీర్ (సెల్ : 9014194784)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **J6332665** ఒరిజినల్‌ను **ది.06-01-2023**న నా ఇంటి వద్ద నుండి గుంటూ రు రిజిస్ట్రారు వద్ద జిరాక్సు సెంటర్‌కు బైకుపై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్ పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

General Notice
IN THE COURT OF THE HON'BLE 1st ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P.No.104/2022

Between:
Kudumula Kumari, W/o. Late Chinna, R/o. Door No: 18-42 - 113,5th lane, Power Peta, Sangadigunta, Guntur(City.& Dist) **- Petitioner**
And
1) Konda Sai Kiran, S/o.Simayya Late, R/o. Door No:6-30-86/2,4th lane, Srinagar, Guntur(City.&Dist.), **2)Shaik Baaji, S/o.Hussain,**R/o. Door No:26-18-58/3,3rd lane, Ankamma Nagar, Masid Street, Kankaragunta, Guntur, 3) The Official Receiver, Dist. Court Complex, Guntur **- Respondents**
ఈ నెంబరు **IP** లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకోనవలసినదిగా కోరుచు శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది: **10-02-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం **10:30**ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 10-02-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K. సాంబశివరావు, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు,
సెల్: 95504 77022

GENERAL NOTICE
IN THE COURT OF THE I ADDL HON'BLE SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 105 / 2022

Between:-
Kolla Gangadhara Rao,S/o......... R/o.Katrapadu(Vil), Vatticherukuru(Md), Guntur Dist. ....Petitioner
And
1)Makkena Pratap,S/o.AmmaRao,2)Chennupati Sri Devi,W/o.Kolla Venkata Krishna Rao,3)Kolla Rama Krishna,S/o.Naga Malleswara Rao, 4)Mannava Veeraiah, S/o.Samba Siva Rao,5)Yadlapalli Koteswara Rao,S/o.Appa Rao,6)Yadlapalli Punnamma,D/o.Ranga Rao,7)Muppavarapu Ramaiah,S/o.Nagaiah,8)Addepalli Sambaiah,S/o. Raghavulu, all are R/o. Katrapadu(Vil),Vatticherukuri (Md),Guntur Dist.,9)Kolla Nitheesha,W/o. Jamppati Ratan Chandra,R/o.Door No:9-254/A,2nd line Taraka Rama Nagar,S.V.N.Colony,Guntur City.,10)Bathineni Srinivasa Rao,S/o.Venkateswarlu,11)Mannava Subba Rao,S/o.Chennaiah,12)Myla Basava Punnaiah, S/o.Subba Rao,13)Myla Srinivasa Rao, S/o.Subba Rao, R-10 to R-13 Are R/o. Katrapadu(Vil), Vatticherukuru(Md),Guntur Dist.,14)Eeedara Sivaiah,S/o.Lakshmi Narayana,R/o. Doppalapudi(Vil),Ponnuru(Md),Guntur Dist., 15) Unnava Supriya, W/o.Gowtham, R/o. Naguluppala Padu(Vil&Md), Prakasam Dist.,16)Makkena Vardhana Rao,S/o.Venkaiah,17)Kannethi RattammaW/o. Sivaiah,18)Palla Lakshmi,W/o. Mohana Rao,19)Manne Lakshmi Prasanna, D/o. Sundara Raju,20) Kandru Vasu,S/o. Sundara Rao, 21) Kanneganti Veerendra,S/o.Veeraiah, R-16 to R-21 are R/o. Katrapadu(Vil),Vatticherukuru(Md), Guntur Dist.,22)Chavali Gangadhara Rao,S/o. Hanumantha Rao,R/o.Sowpadu(Vil),Vatticherukuru (Md),Guntur Dist.,23)Chavali Srinivasa Rao, S/o.Gangadhara Rao, Sowpadu(Vil), Vatticherukuru (Md),Guntur Dsit.,24)Velaga Lalitamba,W/o. Sivannarayana,R/o.Katrapadu(Vil), Vatticherukuru (Md), Guntur Dist.,25)Bathineni Papa Rao, S/o. Sambaiah, R/o.Katrapadu(Vil),Vatticherukuru(Md), Guntur Dist.,26)Konigalla Naga Malleswara Rao,S/o. Janadhana Rao R/o.Vatticherukuru(Vil&Md),Guntur Dist., 27)The Official Receiver,Dist.Court Compound, Guntur. ....Respondents
పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.08-02-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 08-02-2023.
PADALA VIJAY KIRAN, VANGA SRINIVASA REDDY,
Advocates For Petitioner,Guntur ,Cell:

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రాష్ట్ర స్థాయి పాటల పోటీలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పట్టణంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం మ్యూజిక్ అకాడమీ 12వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల గాయని గాయకులు కమిటీ వారిచ్చిన పాటలలో ఒకదాని ఎంచుకొని వీడియో రికార్డ్ చేసి ఆన్‌లైన్ ద్వారా spb.musicacadamy@gmail.comకి ఈ నెల 30వ తేదీ లోపు పంపాలని కోరారు. విజేతలకు పట్టణంలోని ABC CBSE స్కూల్ వేదికగా ఫిబ్రవరి 25వ తేదిన బహుమతులు అందజేస్తారని ఓ ప్రకటనలో తెలిపారు.

జాన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-బెల్లంకొండ : కొప్పుల జాన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత్ కుమారి అన్నారు. సోమవారం మండలంలోని మాచాయపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల జాన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించారు. ఆయన మృతదేహానికి వసంత్ కుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలియజేశారు. వసంత కుమారి వెంట స్థానిక ఎంపీపీ చిన్నపరెడ్డి పద్మ, పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-రెంటచింతల : జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా జెట్టిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి జగనన్న కాలనీ లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలతో పాటు, ఇనుము, ఇసుక, ఇటుక, సిమెంట్, కంకర, కిటికీలు, తలుపులు తదితర ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోవడం లేదని అంతే కాకుండా మౌలిక సదుపాయాలైన రోడ్లు, కరెంట్, నీళ్లు లేకుండా ఏ విధంగా ఇళ్లు నిర్మించుకోవాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టిపాలెం శాఖ సెక్రెటరీ దేరంగుల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ తమ్మిశెట్టి లక్ష్మయ్య, దేరంగుల శివ, తమ్మిశెట్టి నాగరాజు, తమ్మిశెట్టి గురువు పాల్గొన్నారు.

దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన నేతాజీ

విశాలాంధ్ర-ఈపూరు : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడని ముప్పాళ్ల గ్రంథాలయ అధికారిని ఎస్.నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రంథాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకై నిలిచిన విశాలాంధ్ర

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలచి, ప్రజల ఆకాంక్షలకు విశాలాంధ్ర దినపత్రిక అద్దం పడుతోందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. సీపీఐ కార్యాలయంలో విశాలాంధ్ర దినపత్రిక వెలువరించిన 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలకై పోరాడేదే విశాలాంధ్ర దినపత్రిక అని కొనియాడారు. రాష్ట్రంలో జరిగిన పలు ఉద్యమాల్లో విశాలాంధ్ర ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. 71 సంవత్సరాల తరబడి పాఠకులకు, ప్రజలకు వివిధ రకాల సమాచారాన్ని అందించడం జరుగుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల తరఫున సమస్యలను ప్రభుత్వ దృష్టికి పరిష్కరించే దిశగా పోరాటాలు సల్పడములో కీలకపాత్ర వహించడం జరిగిందన్నారు. 71 సంవత్సరాలుగా పత్రిక మనుగడ సాధించడం అనేది సామాన్యమైన విషయం కాదని, ఎంతోమంది సీపీఐ నాయకుల, ప్రజల సహాయ సహకారాలు ఉండడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మున్ముందు కూడా ప్రజల తరఫున విశాలాంధ్ర పత్రిక పోరాడుతూ ప్రజల మన్ననలను తప్పక పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పాశం శిలలీల, లలితకుమారి నాయకులు నాయుడు శ్రీనివాసరావు, బొంతా భగత్‌సింగ్, విశాలాంధ్ర చిలకలూరిపేట, యడ్లపాడు విలేకర్లు షేక్ అల్లాబక్షు, వైబీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం...

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు, ఆందోళనలతో సాధించుకున్న ఏకైక భారీ ఉక్కు పరిశ్రమ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుంటామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. ఎ.ఐ.టి.యు.సి-సి.పి.ఐ రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా నిర్వహిస్తున్న దీక్ష కార్యక్రమ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలోని ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా అమ్మేస్తున్నారని, ఫలితంగా దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమై లక్షలాదిమంది కార్మికులు రోడ్ల పాలయ్యే పరిస్థితి ఉందని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు దేశంలో నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నారని కానీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కూడా కార్పొరేట్ శక్తులకు అంబానీ, ఆదానీలకు వారు అప్పజెప్పుతున్నారని అన్నారు. లాభాలు గడిస్తున్న గనులు, బ్యాంకులు, ఎల్ఐసి, రైల్వేలు, జీవిత బీమా రంగ సంస్థలను, టెలికామ్ రంగాన్ని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ప్రత్యేక నిధులు కానీ రాష్ట్ర రాజధానికి నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిన మోడీ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమను తన అనుంగు మిత్రులకు అప్పజెప్పాలని చూడటం సిగ్గుచేటైన విషయమని దీనిని రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ప్రతిఘటించి అడ్డుకోవాలను పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నరసరావుపేట ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు దీక్షా శిబిరానికి మద్దతు తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేసే వరకు మీరు చేసే పోరాటాలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. టిఎన్‌టియుసి నాయకులు గొట్టిపాటి జనార్ధన్ దీక్ష శిబిరానికి మద్దతు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు కూడా ఈ శిబిరంలో మీరు చేస్తున్న దీక్షలకు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారని తెలిపారు. ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కాపాడు కోవడం కోసం ఎన్ని పోరాటాలైన చేయడా నికి కార్మిక వర్గం సిద్ధంగా ఉన్నదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని ప్రభుత్వ రంగ సంస్థలని కాపాడుకుంటామని కేంద్ర ప్రభు త్వాన్ని ధీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. రైతు సమస్యలపై పల్నాడు కలెక్టరేట్లో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న సిపిఐ, ఎఐటియుసి ఉద్యమాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నామని అన్నారు. రాష్ట్ర కౌలు రైతు సంఘం నాయకులు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవలపూడి రాము, గోపాలరావు, సిఐటియు జిల్లా నాయకురాలు డి.శివకుమారి, షేక్. సిలారు, తదితరులు దీక్షా శిబిరంలో పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈరోజున దీక్షలలో ఏఐటియుసి వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మునుగోటి శీను, ఎఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, దాసరి వరహాలు, జొన్నలగడ్డ హెల్డా, జ్యోతి కుమారి, పగడాల కోటేశ్వరావు, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, వైదన వెంకట్,ఆర్. వందనం, ఎస్ దావీదు, డి. మార్కు, నూలి పుల్లయ్య, షేక్. మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, సోదాల సాంబయ్య, కే. మల్లికార్జున, శ్రీనివాస రెడ్డి తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గురజాల : ఉక్కు సంకల్పంతో చేసిన పోరాటాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అదే ఉక్కు సంకల్పంతో అడ్డుకుంటామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు, ఆందోళనలతో సాధించుకున్న భారీ ఉక్కు పరిశ్రమ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకుంటామని హుస్సేన్ అన్నారు. ఏఐటీయూసీ, సీపీఐ రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు సోమవారం గురజాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుస్సేన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే దేశంలోని నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కూడా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు కట్టబెడుతుంటే నిరుద్యోగులకు ఏ సంస్థలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తారో కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లాభాలు గడిస్తున్న గనులు, బ్యాంకులు, ఎల్ఐసి, రైల్వే, జీవిత బీమా రంగ సంస్థలను, టెలికామ్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాష్ట్ర రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా తీరని అన్యా యం చేసిన మోదీ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమను తన అనుంగు మిత్రులైన అంబానీ, ఆదానీ, ఫోక్సో కంపెనీలకు అప్పజెప్పాలని చూడటం సిగ్గుచేటన్నారు. దీనిని రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ప్రతిఘటించి అడ్డుకుంటామని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉంటుందని, రాష్ట్ర ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ సంఘీ భావం తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి అన్నపురెడ్డి పిచ్చయ్య, జంపుల శ్రీనివాసరావు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల కేంద్రమైన అచ్చంపేటలో సోమవారం సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా అచ్చంపేటలో సీపీఐ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ బృందం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు స్వీకరించారు. అర్జీలపై సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల సీపీఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనాటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలు ఓట్లు దండుకొని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి గృహాలు కట్టిస్తామని చెప్పిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి రూ.1.80 లక్షలు ఇచ్చి ఇల్లు మీరే నిర్మించుకోమని చెప్పటం దుర్మార్గమైన చర్య అని కోటేశ్వరరావు అన్నారు. ఒక ఇంటికి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మండల సీపీఐ కార్యదర్శి ఏదుల మధుబాబు మాట్లాడుతూ జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇచ్చేంతవరకు సీపీఐ పోరుబాట నిర్వహిస్తామని మధుబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ సీపీఐ కార్యదర్శి సంపంగిల ఏడుకొండలు, బాజీ, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-గురజాల : దళితుల సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. సోమవారం గురజాల దాచేపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ కృష్ణదేవరాయలు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. గురజాల మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కలకండ ఆంధ్రయ్య, వైస్ చైర్మన్‌గా తగుళ్ల పెద్ద పిచ్చయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ బడేజాని, మన్నెం కన్యాకుమారి ప్రసాదరావు, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకుడు నాగుల్ మీరా, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మండల కార్యదర్శి గాంధీ, పట్టణ కార్యదర్శి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల చలమయ్య, నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వేగం కన్నా క్షేమం మిన్న : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: వాహనాలు నడిపే వారు రహదారి భద్రతా వారోత్స వాలపై మరింత అవగాహన పెంచుకొని 'వేగం కన్నా క్షేమంగా ఇంటికి చేరుకోవడమే' చాలా ముఖ్యమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలులో భాగంగా పల్నాడు జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ శివ శంకర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించి రహదారి భద్రతా నిబంధలను తెలియచేశారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎం.ఎల్.ఎలు ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతిఒక్కరూ తప్పని సరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అభివృద్ధి చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎం ఎల్ ఏ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి వాహన ధారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇప్పటివరకు వాహనాలను నడుపుతూ ఒక్క ప్రమాదం జరగకుండా చూస్తున్న పలువురు డ్రైవర్లను అతిథులు సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన వారితో ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డ్రైవర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికార్లు పాల్గొన్నారు.

ఆర్‌బీకే సేవలను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల సేవలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన దుర్గి రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశమయ్యారు. రైతుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఏ మేరకు అందాయో అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అసిస్టెంట్లు ప్రతి పథకాన్ని తమ దృష్టికి తీసుకొచ్చి వారి సేవలను అందిస్తున్నారని రైతులు చైర్మన్‌కు తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గత 75 సంవత్సరాల్లో లేనటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పూర్తిగా రైతు పక్షపాతి అని, జిల్లాలో సివిల్ సప్లై ద్వారా ఎక్కడికక్కడ వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గతం కంటే 20 లక్షల టన్నులు వడ్లు కొనడం జరిగిందని తెలిపారు. పంటలు పండించే రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటటువంటి రూ.2 వేలతో కలిపి రూ.13,500 రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక్క దుర్గి మండలానికి సంబంధించి రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం రూ.6 కోట్లు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. టార్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు, డ్రిప్స్ తదితర వ్యవసాయ పరికరాలు అందించడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని చెప్పారు. గ్రామాల్లో యూనిట్స్ ఏర్పాటు చేసి సబ్సిడీపై ట్రాక్టర్లు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అమీర్ రెడ్డి, ఎంపీటీసీ కటకం గోపాల్, సొసైటీ చైర్మన్ పి.బ్రహ్మానందరెడ్డి, పశువైద్యాధికారి దిలీప్, రోశిరెడ్డి, కోటేశ్వర నాయక్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ అందుబాటులో వైద్యం: మంత్రి

విశాలాంధ్ర-గురజాల : రానున్న రోజుల్లో ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. సోమవారం నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాల నుంచి గ్రామాల వరకు ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులో ఉంచడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. అనంతరం గురజాల పట్టణంలో గురజాల శాఖ నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందారెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి యేసురత్నం, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ బడేజాని, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకుడు నాగుల్ మీరా, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, మండల కార్యదర్శి గాంధీ, పట్టణ కార్యదర్శి అన్నారావు, ఎంపీపీ కొమ్మినేని బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల చలమయ్య పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు భూమి విరాళం

విశాలాంధ్ర-వెల్దుర్తి : స్వగ్రామమైన కండ్లకుంటలో గ్రామస్తులు స్మశాన వాటిక కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన మానుకొండ మార్కొండ రెడ్డి సుజాత దంపతులు ఎకరం భూమిని కొనుగోలు చేసి స్మశాన వాటికకు విరాళంగా ఇచ్చారు. సోమవారం మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ స్మశాన వాటికకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కొండ రెడ్డి సుజాత దంపతులు తమ సొంత ఖర్చులతో భూమిని స్మశాన వాటికకు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. అలాగే గ్రామంలో వివిధ సామాజిక వర్గాలకు ఐదున్నర ఎకరాల భూమిని కేటాయించి స్మశాన వాటిక నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మాజీ జడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, చింత ఆదినారాయణ, హైకోర్టు అడ్వకేట్ వొద్దుల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అరెస్టులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మంత్రి అంబటి రాంబాబు అక్రమాలు, అరాచకాలపై యుద్ధం చేస్తున్నందుకే అరెస్టులు చేస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు హెచ్చరించారు. అచ్చంపేట మండల పర్యటనలో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చిన గాదె వెంకటేశ్వరరావును అక్రమంగా అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంత్రి రాంబాబు తనపై వ్యక్తిగతంగా కక్ష పెంచుకుని తనను భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ఉడతా ఊపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో అనేక అక్రమాలకు కేంద్రబిందువుగా అంబటి రాంబాబు ఉన్నారని ఆరోపించారు. సత్తెనపల్లిలో గంగమ్మ దంపతులకు జరిగిన అన్యాయాన్ని, నిషేదంలో ఉన్న లక్కీడ్రా పేరిట కోట్ల రూపాయలు వసులు చేసిన విషయంలో జనసేన పోరాడుతున్నందుకే అంబటి రాంబాబు అరెస్టులకు తెగబడుతున్నాడన్నారు. అంబటికి ఏమాత్రం ధైర్యం ఉన్న బహిరంగ చర్చకు రావాలని గాదె సవాల్ విసిరారు.

చికిత్స పొందుతున్న కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని గుర్రంవారిపాలెం గ్రామానికి చెందిన గుర్రం ఏడుకొండలు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఏడుకొండలను సోమవారం తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గుంటూరు నగరంలోని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. గుర్రం ఏడుకొండలు కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా నిచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, గుర్రం సుబ్బారావు ఉన్నారు.

దళితులను దగా చేసిన సీఎం : జీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట: సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దళితులను దగా చేశారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నిబంధనలను విస్మరించి 3 లక్షల కుటుంబాల్లో చీకటిని నింపిన జగన్ రెడ్డి ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన 26 పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను జగన్ రెడ్డి ప్రభుత్వం దారి మళ్లించడం దుర్మార్గమని అన్నారు. నాడు టీడీపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఆయా వర్గాల కోసం 26 పథకాలు కేటాయించడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ పథకాలు రద్దు చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు సంబంధించిన 26 పథకాలను తక్షణమే పునరుర్ధించాలని కోరారు. ఈ సమావేశంలో ఎచ్‌ఆర్‌డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, ఫిరంగిపురం(మం) & గ్రామం, కొండ మెట్ల బజారు, డోర్.నెం.6-83 కాపురస్తురాలు, దోశిపత్తి సావిత్రి,భర్త, గురునాథం గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులు నాక్లయింటు, వారి తోబుట్టువులు 6గురుకు తండ్రి గారైన గెల్లి బాలకోటయ్యగారి కుమారుడు సుబ్బారావుగారికి చెందిన ఆస్తులై వున్నవి. సదరు గెల్లి సుబ్బారావు గారు తన జీవిత కాలంలో తన ఆస్తులు గురించి వీలునామా వ్రాసి ది.12-09-2018న ఫిరంగిపురం యస్.ఆర్.ఓ. లో ద.నెం.34/బి33/2018గా రిజిష్టర్‌చేసి యున్నారు. సదరు వీలునామా ప్రకారం నాక్లయింటుతోపాటు వారి తోబుట్టువులందరికీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులపై హక్కులు [illegible]

లక్ష్మీ సుబ్బయ్య, అడ్వకేట్, చాకలిగుంట, నరసరావుపేట, పల్నాడుజిల్లా.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన చోళమండలం ఇన్వెస్ట్ మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) గుంటూరు వారి సూచనలమేరకు యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరుజిల్లా,పొన్నూరు(మం),చింతలపూడి(గ్రా), డోర్.నెం. 1-125/ఏ కాపురస్తులు 1) మూరుపూడి గోపాలరావు గారి కుమారుడు వెంకట్రామయ్య, 2)వీరి భార్య విజయలక్ష్మీగార్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది.13-10-2011న విక్రయ దస్తావేజు నెం.3271/2011 యస్.ఆర్.ఓ. పొన్నూరు ద్వారా కాటాబత్తుని సుబ్బారావుగారి వద్ద నుండి రిజిష్టరు పొంది [illegible]

M/s. KOTAMRAJU LAW ASSOCIATES
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road
Chuttugunta, Guntur. Cell :9490343123

ఒరిజినల్ SSC సర్టిఫికెట్ పోయినది

శీలం నాగ జ్యోతి తండ్రి సుబ్బారావు. జెట్టిపాలెం గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా. నేను రెంటచింతలలో నా ఒరిజినల్ SSC సర్టిఫికెట్ రోల్ నెం 21141 23377 ను జిరాక్స్ తీసుకుని మా ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ సర్టిఫికెట్ ఎక్కడో పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల 8790947061 నంబర్ కు తెలియపరచగలరు.

10వ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు పోయినవి

కంబాల విజయ కుమారి తండ్రి ఈదయ్య అను నేను పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, లచ్చంభావి గ్రామ నివాసినైయున్నాను. అయితే నాకు సంబంధించిన 10వ తరగతి (HT NO : 1315115327), ఇంటర్మీడియట్ (HT NO: 1506214683) ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఈనెల 17న లచ్చంభావి నుండి మాచర్ల కు వచ్చి వెళుతుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెతికిననూ కనబడలేదు. ఎవరికైనా దొరికిన యెడల 9440104336 నెంబర్ కు ఫోన్ చేయగలరు.

మహారాజశ్రీ ప్రిన్సిపుల్ మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మాచర్ల

O.S NO : 121/2014

వెలనాటి మస్తానమ్మ - వాది.

వర్సెస్,

దేవసబోయిన ముసలయ్య (died)LRs 7 Others - ప్రతివాదులు.

To,

లింగంపల్లి తిరుపతమ్మ భర్త రామారావు, హిందూ, వయస్సు 36 సంవత్సరములు, R/o. గురజాల, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావా ను వాది ప్లేయింటు పరిహారార్థం దావాను దాఖలు చేసి ఉన్నారు. (శ్రీ కోర్టు వారు పై నెంబరు దావా లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిన నూ తీసుకొనడం లేదు. కనుక మీరు పై నెంబరు దావాలో మీకు గల అభ్యంతరములను ది.8-2-2023 తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు బదులు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములను తెలుపవలెను. లేనియెడల పై నెంబరు దావాను మీ పరోక్షముందు తీర్మానం చేయబడును.

వాయిదా ది.8-2-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గంధ్రకోట శ్రీనివాసరావు
వాది తరపు న్యాయవాది,
మాచర్ల.

మహారాజ శ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

O.S NO 83/2018.

బిట్వీన్ :

పాసెం లక్ష్మినారాయణ రెడ్డి - వాది

వర్సెస్,

మారావజ్జుల గౌరీశంకర్ మరణించినందున వారసులు - ప్రతివాది మరియు ప్రపోజ్డ్ ప్రతివాదులు 2 TO 4.

R-2 : మారావజ్జుల త్రిపుర సుందరీ దేవి ఏ బాలా త్రిపుర సుందరీ దేవి, భర్త గౌరీ శంకర్, శర్మ దాబా వెనుక, శ్రీనగర్ కాలనీ R/o. మంగళగిరి, గుంటూరు జిల్లా.

R-3 : మారావజ్జుల శ్రీలక్ష్మీ మంజూష D/o. గౌరీ శంకర్, శర్మ దాబా వెనుక, శ్రీనగర్ కాలనీ R/o మంగళగిరి గుంటూరు జిల్లా.

R-4 : మారావజ్జుల లక్ష్మి D/o. గౌరీ శంకర్, శర్మ దాబా వెనుక, శ్రీనగర్ కాలనీ, R/o. మంగళగిరి, గుంటూరు జిల్లా.

పై దావా నందు దాఖలు కాబడిన I.A 1186/2019, 1187/2019 మరియు I.A 1188/2019 నందు రెస్పాండెంట్లు అయిన మీరు హాజరవుటకు ది.31-1-2023న వాయిదా ఉన్నది. ది.31-1-2023న పై I.A ల నందు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగాను లేదా అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలియజేయని యెడల పై I.Aలను మీ పరోక్షమందు శ్రీ కోర్టువారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

వాయిదా ది. 31-1-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కలివెల ప్రభుదాసు,
వాది తరపు న్యాయవాది, గురజాల.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన PIRAMAL CAPITAL & HOUSING FINANCE LTD., గుంటూరువారి సూచనలమేరకు యావన్మందికీ తెలియ జేయునదిఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరుసిటీ,లాలాపేట,చిన్నబజార్ కాపురస్తులు, లేటు పకీరాబాద్ శ్యాంబాబుగారి భార్య 1)సరస్వతి, వీరి సంతానం 2) నాగరాజు, 3) భారతి, 4)రాజేష్ గార్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖాగా వుంచి ఋణం కొరకు నాక్లయింను సంప్రదించియున్నారు. సదరు ఆస్తి పకీరాబాద్ శ్యాంబాబుగారు ది.28-10-1992న విక్రయ ద.నెం.9870/1992 యస్.ఆర్.ఓ.గుంటూరు ద్వారా కొనుగోలుచేసి సర్వహక్కులతో అనుభవించుచూ మరణించిన దరిమిలా పై తెలిపిన సరస్వతీ, వీరి సంతానము మాత్రమే ముఖ్య వారసులమై వున్నామని సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెంబర్లు 9076/1992, 3891/1985 మరియు 2077/1997 యస్.ఆర్.ఓ. గుంటూరులలో రిజిష్టర్ కాబడినవి మరియు రిజిష్టరు అద్దె ఖరారునామా దస్తావేజు నెం.3468/1998 పోయినవని సదరు విషయమై పాతగుంటూరు పోలీసు వారికి ఫిర్యాదుచేసి, సదరు ఫిర్యాదుకు మీ సేవ రసీదు నెం. MLD012300284124గా పొందియున్నామని తెలిపియున్నారు. అట్టిపై సరస్వతి వగైరాలు నాక్లయింటును ఋణముకొరకు సంప్రదించియున్నారు. కావున ఎవరికైనా పోయిన డాక్యుమెంట్లు దొరికినయెడల నాక్లయింట్లుకు తెచ్చి ఇవ్వగలరని మరియు సదరు షెడ్యూలు ఆస్తిపైగాని, మంజూరు చేయు ఋణము పైగాని, పోయిన దస్తావేజులపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరా లు ఉన్నచో 15రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియ జేయనిచో నిష్పేచి ఆస్తిగా పరిగణించబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు: గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియా, చిన్నబజార్, పాత వార్డు నెం.9, బ్లాక్ నెం.1, టౌన్ సర్వే నెం.50, అసెస్మెంట్ నెం.17176, డోర్.నెం.18-16-32, కొత్త అసెస్మెంట్ నం.24132, డోర్.నెం.18-16-39, చ.గ.282 లు స్థలం, అందలి పురాతన పెంకుటిల్లు వగైరాలకు హద్దులు. తూర్పు:మునిసిపల్ రోడ్, అ.35-9లు,దక్షిణం:ప్రభుత్వ మహిళా పాఠశాల కాంపౌండ్, కొంత వరకు ఈశ్వ స్థలం, కొంత మేరకు ఈ అస్తి యొక్క కాంపౌండ్ గోడ, అ.62లు, అక్కడి నుండి డిటో స్కూలుకు చెందిన గోడ,అ.10లు, పడమర: ప్రభుత్వ మహిళా పాఠశాల గోడ,అ.35-9లు,ఉత్తరం:హసన్ అహమద్ సాహెబ్ ఇంటి గోడ, అ.71లు.

M/s. KOTAMRAJU LAW ASSOCIATES
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road,
Chuttugunta, Guntur. Cell :9490343123

చట్టాన్ని అతిక్రమించే వారిని ఉపేక్షించం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : చట్టాన్ని అతిక్రమించే వారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత జిల్లాలో ప్రజాశాంతికి భంగం కలగకుండా శాంతి భద్రత పరిరక్షణ కొరకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిరోధించడంపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీలు, అనుమానితులు, మాజీ నేరస్తులు, జైలు శిక్ష అనుభవించి ఇటీవల బయటకు వచ్చిన వ్యక్తుల మీద ప్రత్యేకంగా దృష్టి సారించి ఎప్పటికప్పుడు వారి కదలికలపై నిఘా ఉంచామన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల పట్టణానికి చెందిన షేక్ రెహమాన్ అలియాస్ రెహమాని రెండు హత్యయత్న, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో ముద్దాయిగా ఉండి బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లోని పలు కేసులలో నేరస్తుడిగా ఉండడంతో సత్ప్రవర్తన ఉండుటకు రౌడీషీట్ తెరిసినప్పటికీ ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేకపోవడంతో పాటు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా వివిధ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఈనేపథ్యంలో కలెక్టర్ విజయకృష్ణన్ అనుమతితో పీడీ చట్టం అమలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపిచామన్నారు. గతంలో జిల్లాలో నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న 13 మంది, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న ముగ్గురు రౌడీ షీటర్ల పై పిడి చట్టం ప్రయోగించడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : వైద్యశాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి సూచించారు. సోమవారం నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ముందుగా వైద్యశాలలోని గదులను, వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది విస్తృత సేవలు అందించినందుకు ప్రైవేట్ ఆసుపత్రిల కంటే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కుదిరిందన్నారు. ప్రభుత్వం వైద్య రంగం పై ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దానిలో భాగంగా అదనపు గదులు నిర్మాణం, సాంకేతిక నైపుణ్యంతో కూడిన వైద్య పరికరాలు, ఎంతో విలువైన మందులు, సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో లభ్యమయ్యే వైద్య సదుపాయాలు పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. అవన్నీ ప్రజలకు ఉపయోగపడేలా వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలని చెప్పారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కన్నా శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు, పరిశా శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైద్య సిబ్బంది బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు సేవలందిస్తే వైద్యశాలకు కావాలసిన మౌలిక సదుపాయాలు, అదనపు గదులు నిర్మాణం వంటివి మరెన్నో సదుపాయాలను ఎంపీ మోపిదేవి ప్రభుత్వంతో మాట్లాడి సమాకుర్చడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాలు ఉపయోగించు కోవాలని వారు కోరారు.ఈ సమావేశంలో వైద్యులు చిన్న గురువులు, ఉదయ్ కుమార్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసారు. జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తు, ప్రజల కోసం ప్రజా నాయకుడుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "యువగళం" నినాదం తో చేపడుతున్న పాదయాత్రకి ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని విష్ణుకుండి నగర నందు అత్యంత వైభవంగా కన్నుల పండగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి మాజీ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు వినుకొండ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ముప్పాళ్ల పాల్గొని తెలుగు "తెలుగు యువ గళం" ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు ఇందులో భాగంగా వార్డు పెద్దలచే పులిహోర పంపిణీ చేశారు అలానే "యువ గళం" పట్టణంలో ఏర్పాటుచేసిన జండాల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి చిరుమామిళ్ల కోటేశ్వరరావు గన్నమనేని నారాయణ ముండ్రు సుబ్బారావు వంకాయలపాటి పేరయ్య మురళి కృష్ణ యాదవ్ సోమేపల్లి బ్రహ్మయ్య సోమేపల్లి శ్రీనివాసరావు గౌడుగులూరి సుబ్బారావు బోడపాటి రామారావు గంగినేని రాఘవ మరియు తెలుగు యువత అధ్యక్షులు తూమాటి కాశి యువ గళం నాయకులు నరేష్ సునీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు

విశాలాంధ్ర-రేపల్లె : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర సమితులు ఇచ్చిన పిలుపు మేరకు రేపల్లె ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు మాటాడుతూ రాష్ట్రంలో ఉన్న పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ విశాఖ ఉక్కు కర్మాగారం అని, దానిని ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 32 మంది ప్రాణాలను బలి దానం చేసి, 62 మంది ఆనాటి వామపక్ష శాసన సభ్యులు రాజీనామా చేసి పోరాడి సాధించుకున్న గొప్ప చరిత్ర కలిగిన కర్మాగారాన్ని నేడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పోస్కో కంపెనీకి కట్టబెట్టాలని చూస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని నాగాంజ నేయులు పిలుపునిచ్చారు. సీపీఐ రేపల్లె, వేమూరు ఏరియా కార్యదర్శులు గొట్టుముక్కల బాలాజీ, బందారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యక్ష, పరో క్షంగా లక్షా యాభై వేల మందికి ఉపాధిని కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, ఇతర డివిడెంట్ల రూపంలో రూ.50 వేల కోట్లు సమకూర్చుతున్న విశాఖ ఉక్కును నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలనుకోవడం తెలుగువారికి ద్రోహం చేయడమేనన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తూ, నాణమైన ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఎలాంటి పోరాటాలకైన వెనుకాడేది లేదని వానే హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ పార్థసారథికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు చొక్కాకుల శివశంకర్, గొట్టుముక్కల శ్రీమన్నారాయణ, పరుచూరి వెంకటేశ్వరరావు, సిరంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల వెంకటేశ్వర్లు, సజ్జా రాజబాపయ్య, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాగా ఏర్పడిన అనంతరం తొలిసారిగా జరగనున్న గణతంత్ర దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం 74వ గణతంత్ర వేడుకల నిర్వహణపై ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాగా ఏర్పడిన బాపట్లలో తొలి సారిగా వేడుకలు నిర్వహించడం అధికారులు అదృష్టంగా భావించాలని చెప్పారు. వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలా జరపాలన్నారు. పోలీసు కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఎలాంటి అవాంతారాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రగతిని చాటిచెప్పేలా శెకటాల ప్రదర్శన ఉండాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శన ఉండాలన్నారు. జాతీయభావాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడమే ముఖ్యమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించాలన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు విధిగా హాజరుకావాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు ఇచ్చేలా జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె. లక్ష్మీ శివజ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

స్పందన అర్జీలకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. పలు సమస్యలు పరిష్కారం కోసం జిల్లా నుంచి 105 అర్జీలు నమోదయ్యాయి. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాము పోర్టల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. గడువులోగా పరిష్కరించడానికి మండలస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేయాలన్నారు. అర్జీలు ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయడానికి సచివాలయం డిజిటల్ అసిస్టెంటును కలెక్టరేట్‌లో నియమిం చాలన్నారు. గ్రామ పంచాయతీలలో చెరువులు నిర్వహించే మత్స్యకార సొసైటీల పునరుద్ధరణ పక్కాగా నిర్వహించాలన్నారు. అనర్హులు వుంటే వారిని తొలగించడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాల సెలవులు, మెడికల్ లీవ్స్, ప్రసూతి, తదితర సెలవులు పొందిన ఉద్యోగులపై సమగ్ర నివేదిక కలెక్టరేటుకు అందించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధుల నిర్వహణలో నిర్లిప్తంగా వ్యవహరిస్తూ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మెప్మాలోని చీరాల సిటీ మేనేజర్ రాణిని సస్పెండ్ చేయాలని మెప్మా పి.డి.ని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె.లక్ష్మీ శివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి అడుగులు వేయాలి: కేసన

విశాలాంధ్ర - బాపట్ల : బీసీలు సామాజిక, రాజకీయ, సంక్షేమ, సమగ్ర అభివృద్ధి కొరకు కమిషన్ వేసి అభ్యున్నతికి అడుగులు వేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని బెస్తపాలెంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ కమిషన్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. బీసీల అభ్యున్నతికి ఆయన చేసిన సిఫార్సును అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయటం సరికాదని హెచ్చరించారు. వెనుకబడిన తరగతులను గుర్తించమని 11 సూచికలు ఆధారంగా వెనుకబడుతనాన్ని గుర్తించేందుకు సుమారు రెండు సంవత్సరాలు 406 జిల్లాలలో బీపీ మండల్ పర్యటనలు జరిపి ఈ కమిషన్ నివేదికను సిఫార్సు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బీసీల అభ్యున్నతిపై కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 12వ తేదీన గుంటూరులో బీపీ మండల్ విగ్రహావిష్కరణ రంగ రంగ వైభవంగా జరుగుతుందని, జాతీయస్థాయిలో బీసీ నేతలు పాల్గొంటారన్నారు. ఆ సభకు బీసీలందరూ హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముందుగా బెస్తపాలెంలోని మత్స్యకారుల సొసైటీ సభ్యులు శంకరరావు కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ద్వారక, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య, జిల్లా న్యాయసలహాదారుడు అంగలకుదురు టి.నటరాజన్, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, బాపట్ల నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల మహేష్, యువజన అధ్యక్షుడు ఎస్ఎస్పి రాజు, పట్టణ అధ్యక్షుడు తురక గోపి, పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపినాథ్, నేతలు భాను, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహిణి అనుమానిత మృతిపై కేసు నమోదు

డొక్కు రాధ (ఫైల్)

విశాలాంధ్ర-కొల్లూరు : గృహిణి ఉరి వేసకుని మృతి చెందడం పట్ల కొల్లూరు పోలీసులు అనుమానిత మృతి కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కృష్ణా జిల్లా కమ్మవారిపాలెంకు చెందిన కృష్ణారావు కుమార్తె రాధను (24) 2018లో కొల్లూరు మండలపరిధిలోని యాదవ పాలెంకు చెందిన డొక్కు కోటేశ్వరరావుకు ఇచ్చి పెళ్లి జరిపించారు. రాధకు పిల్లలు కలగకపోవడంతో భర్త, అత్త, ఆడపడుచులు వేదింపులకు గురి చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు పుట్టింటికి వెళ్లి వచ్చిన రాధతో ఇంట్లో నగదు కనిపించని విషయంతోపాటు, సంతానం లేకపోవడంపై శుక్రవారం సాయంత్రం గొడవ జరిగింది. ఆసమయంలో భర్తతో కలసి, అత్త, ఆడపడుచులు ఆమెపై దాడి చేయడంతో తలకు గాయ మైంది. ఈవిషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు యాదవపాలెం వచ్చి సర్దిచెప్పి ఆదివారం తిరిగి వెళ్లారు. ఆదివారం రాత్రి కోటేశ్వరరావు ఫోన్ చేసి మీ అమ్మాయి ఉరిపెట్టుకుని చనిపోయిందని సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వచ్చిన ఆమె తల్లిదండ్రులు, బంధువులు రాధ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శామ్యూల్‌రాజీవ్‌కుమార్ తెలిపారు.

ప్రజల భావోద్వేగాలతో నిర్మితమైన విశాఖ ఉక్కు

విశాలాంధ్ర-చీరాల : రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, తెలుగు ప్రజల భావోద్వేగాలతో, బలిదానాలతో నిర్మితమై ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మన్నికైన, నాణ్యమైన ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిలబెట్టుకోవటానికి రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. సోమవారం ఏఐటీయూసీ సీపీఐ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ32 మంది ప్రజల బలిదానాలతో,26 వేలమంది రైతుల త్యాగాలతో,67 మంది శాసనసభ్యులు,ఏడుగురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో 'ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు' సాధించబడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా,సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తూ నేడు 35 వేలమంది పర్మినెంటు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా,లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్లు పన్నులు చెల్లిస్తున్న సంస్థని అన్నారు. ఈ సంస్థను ప్రయివేటికరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల సీపీఐ కార్యదర్శి కోలా వీరంజనేయులు, వేటపాలెం మండల కార్యదర్శి పి వెంకటేశ్వరరెడ్డి, చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, సీపీఐ సీనియర్ నాయకులు కోట సుబ్బారావు, చీరాల శాఖ కార్యదర్శి ఎం సాంబశివరావు, చీరాల శాఖ సహాయ కార్యదర్శి తన్నీరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల భూముల కోసం బావిరెడ్డి పోరాటం అజరామరం

నేడు సీపీఐ సీనియర్ నాయకులు బావిరెడ్డి 43వ వర్ధంతి

విశాలాంధ్ర-కొల్లూరు : రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా బావిరెడ్డి చేసిన పోరాటాలు అజరామరంగా నిలిచిపోతాయి. జమిందారి అకృత్యాలకు వ్యతిరేకంగా ఇళ్లు, వాకిలి, భార్యా, బిడ్డలను వదిలి అనునిత్యం జమిందారి కబంధ హస్తాల్లో ఉన్న లంక భూముల కోసం అలుపెరగని పోరాటం చేశారు. జమిందారి కుతంత్రాలకు ఎదురొడ్డి నిలిచి నిరంతరం ఆనాడు తన సహచర పాతతరం కమ్యునిస్టు నాయకులతో కలసి బావిరెడ్డి వెంకటేశ్వరరావు సాగించిన పోరట ఫలంతోనే జమిందారి చెర నుంచి పంట భూములు రైతుల చేతికి దక్కడానికి మూల కారణం. చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా గాజుల్లంక రైతులు జరిపిన విప్లవాత్మక పోరాటం రాష్ట్రంలోనే సంచలనం సృష్టించింది. భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల అభ్యున్నతికోసం ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఇబ్బందులు ఎదురైనా, నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించిన ఆదర్శ కమ్మునిస్టు, జమిందారీ వ్యతిరేక రైతాంగ పోరాట యోధుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు నాటి తెనాలి తాలూకా, కొల్లూరు మండలంలోని ఆవుల వారిపాలెంలో 1920లో జన్మించారు. కొల్లూరులో ప్రాథమిక విధ్యనభ్యసించిన ఆయన ఎస్ఎస్ఎల్‌సీ చదువుతున్న రోజుల్లోనే జాతీయ భావావేశం అబ్బింది. స్వతంత్ర పోరాట గాధలతో ప్రభావితులయ్యారు. 1936-38 సంవత్సరంలో గుంటూరు ఏసీ కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఆనాటి కాంగ్రెస్ సోషలిస్టు భావాలుగల పులుపుల శివయ్య, మానికేని బసవపున్నయ్య, ప్రతాప రామసుబ్బయ్య, తుమ్మల వెంకట్రామయ్యలతో పరిచయమైంది. స్వాతంత్రోద్యమంలో ఆనాటి గ్రామ పెత్తందార్ల ఆగ్రహానికి గురయ్యారు. గుంటూరులో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభలో పాల్గొని ఆ పార్టీలో చేరారు. బ్రిటీష్ ప్రభుత్వ అనుచరుడైన చల్లపల్లి రాజాతో పోరాటానికి సిద్ధపడ్డారు. జమిందారుకు అండగా ఉన్న పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి అమాయకులైన రైతు కూలీలపై దౌర్జన్యం చేశారు. రైతు కూలీలు ప్రతిఘటించడంతో పోలీసులు కాల్పులు నిర్వహించారు. 1947 ఏప్రియల్ 10వ గాజుల్లంకలో ఉద్యమించిన రైతు కూలీల రక్తం కృష్ణనీటిలో కలసి ప్రవహించింది. పోలీసుల కాల్పుల్లో వీరనారి బావిరెడ్డి వియమ్మ (45), సనక సుబ్బారావు (25), మత్తి సుబ్బారావు (18), తాడిశెట్టి వెంకటేశ్వరరావు (12), అమరులయ్యారు. కృష్ణానదీ తీరంలోని గాజుల్లంకలో చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం రాష్ట్రంలోనే సంచలనం కలిగించింది. పట్టువిడవని విక్రమార్కునిలాగా భావిరెడ్డి వెంకటేశ్వరరావు, కామ్రేడ్ నిమ్మగడ్డ బాలభాస్కరరావు, సనక పోతయ్య, చందన వెంకటేశ్వరరావు, కమ్మెల కనకదుర్గయ్యలలో ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ప్రభుత్వం శాంతి భద్రతల పేరుతో సాయుధ పోలీసు దళాలను లంకలపైకి పంపింది. భావిరెడ్డి ఇల్లును చుట్టుముట్టారు. అరెస్టు చేసి తెనాలి, రేపల్లె, విశాఖ, బళ్లారి జైళ్లకు పంపారు. అస్వస్థతకు గురికావడంతో వైద్య కోసం విడుదల చేశారు. జమిందారు కక్షకట్టి హత్యకేసులో నిందితుని చేశారు. మరల రహస్య జీవితంలో లంక భూములు, బంజరు భూముల పోరాట ఉధ్యమాలను భావిరెడ్డి కొనసాగించారు. జమిందారు ముఠాలను ఎదుర్కొంటూ, పేద ప్రజల పక్షాన ఉండి లంక గ్రామాల్లో తాలుకాలో కుమ్యునిస్టు పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శ కుమ్యనిస్టు బావిరెడ్డి వెంకటేశ్వరరావు. బావిరెడ్డి తుది శ్వాస వరకు కమ్యునిస్టు సిద్ధాంతాల కోసమే కృషి చేశారు. అన్ని పార్టీల వారి అభిమానం పొందిన ఆయన జనవరి 24న మృతి చెందారు. నేటితరం కమ్యునిస్టులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాడానికి మార్గదర్శకంగా నిలిచారు.

నేడు 43వ వర్ధంతి

చల్లపల్లి జమిందారీ వ్యతిరేఖ పోరాట యోధుడు, కుమ్యునిస్టు పార్టీ నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు వర్ధంతిసభ మంగళవారం సాయంత్రం కొల్లూరు మండలం ఆవులవారిపాలెంలో జరుగుతుందని సీపీఐ బాపట్ల జిల్లా సమితి సభ్యులు ఘంట రాంబాబు, భావిరెడ్డి ప్రభాకరరావులు తెలియజేశారు. ఆవులవారి పాలెం-పెసర్లంక మూడు రోడ్ల కూడలి వద్దనున్న బావిరెడ్డి స్మారక స్థూపం వద్ద నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ, ఎస్టీయూ నాయకులతోపాటు రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు.

విశాఖ ఉక్కును రక్షించండి: జంగాల

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్‌కు తలమానికమైన విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ రెవిన్యూ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలో పాల్గొనాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తెనాలి గాంధీనగర్ సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాటయోధులు త్యాగధనుల కృషి ఫలితంగా విశాఖ ఉక్కు ఏర్పడిందన్నారు. పెద్దఎత్తున ఉక్కు ఉత్పత్తి చేస్తూ దేశంలోనే అగ్రగామి ప్రభుత్వ సంస్థగా ఉన్న విశాఖ ఉక్కును పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయాలనే కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిరసన తెల్పాలన్నారు. ఆనాడు విద్యార్థులు, పార్టీ శ్రేణులు బలయ్యారన్నారు. మోదీ అధికారంలోకి వచ్చి లాభాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా బహుళ జాతి సంస్థలకు విక్రయిస్తూ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉద్యమం ద్వారా విశాఖ ఉక్కును రక్షించుకోవాలన్నారు. సీపీఐ-ఏఐటీయూసీ రాష్ట్ర సమితుల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణకై ఈ నెల 27వ తేదీన విశాఖ నగరంలో జరుగు మహాగర్జనకు మద్దతుగా జనవరి 24వ తేదీన తెనాలి, మంగళగిరి, పొన్నూరు నియోజకవర్గాల వారు తెనాలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని, 25న గుంటూరు, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల వారు గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, ప్రజాసంఘాలు అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి చేరుకుమల్లి సింగారావు, బాలస్వామి, మద్దినేని కిరణ్, పాశం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

1998 మెమో రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - బాపట్ల : దళితుల రిజర్వేషన్లు రద్దు చేయాలనే కుట్రపూరిత ఆలోచనతో 1998 మోమును ప్రవేశపెట్టారని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విమర్శించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవేశపెట్టిన మోమో రద్దు చేయాలని కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ దేశ సంపదను పెంపోందించటంలో ఎస్సీ ఎస్టీ ముస్లీం మైనార్టీ బహుజన క్రైస్తవులు ఉన్నారని తెలిపారు. ఇంకా చాలా చోట్ల వెనకబడి ఉన్నారని ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే 1998 మోమోను రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయలకు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తదితరులున్నారు.

ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఫిర్యాదుదారులకు సత్వరమే చట్టప్రకారం న్యాయం చేయాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 41 మంది పలు సమస్యలపై ఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాల్సిన భాద్యత ఉందన్నారు. పిర్యాదుదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇవ్వాలని తెలిపారు. ఫిర్యాదిదారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం చేసి తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించాలన్నారు. అదనపు ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు

యువగళంను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు

విశాలాంధ్ర-వినుకొండ: యువ గళం పాదయాత్ర జయప్రదం కావాలని కోరుతు వినుకొండ నియోజకవర్గ టిడిపి అధ్వర్యంలో జీ.వి.ఆంజనేయులు ఆదివారం వినుకొండ నుంచి మదమంచిపాటి వీరాంజనేయ స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. పాదయాత్రకు మాజీ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర, గురజాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మ రెడ్డి, టిడిపి నాయకులు కోడెల శివరామ్, మాజీ రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు కలెక్టరేట్ డ్రైవర్లు విరాళం

విశాలాంధ్ర - బాపట్ల : క్షయ వ్యాధిగ్రస్తులకు కలెక్టరేట్‌ని డ్రైవర్లు విరాళాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కలెక్టర్ కె.విజయకృష్ణన్ చేతుల మీదుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విజయమ్మకు డ్రైవర్లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ వేతనాలు పొందే డ్రైవర్లు విరాళాలతో తమ ఉదారతను చాటుకున్నారని ప్రశంసించారు. క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి డ్రైవర్లు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. కె. లక్ష్మీ శివజ్యోతి, ఆర్.డి.ఓ. జి. రవీందర్, జిల్లా కలెక్టర్ కారు డ్రైవర్ వెంకట్, జె.సి. కారు డ్రైవర్ అభి, బాపట్ల, చీరాల ఆర్.డి.ఓ. కార్ల డ్రైవర్లు కోటి రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పొడిగింపు అభినందనీయం

విశాలాంధ్ర-చీరాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని (ఉప ప్రణాళిక) మరో పది ఏళ్లు పొడిగిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం అభినందనీయమని సీనియర్ వైసీపీ నాయకులు,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి నీలం శామ్యూల్ మోజెస్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దళితుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కన్న కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. నవరత్నాల పథకాలను తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ మరియు పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తున్నారని, మన రాష్ట్రము నకు వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరింతకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : టీడీపీ యువనేత, ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చందోలు సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును ఏర్పాటు చేసి కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అఫ్జల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మనువడిగా రాజకీయాల్లోకి వచ్చిన లోకేష్ పార్టీలో కార్యకర్తల సంక్షేమం కోసం చేసేసి కృషి ఎనలేనిదన్నారు. ఎమ్మెల్సీగా, మంత్రిగా పనిచేసి, ఆ పదవులకే వన్నె తెచ్చాడని కొనియాడారు.త్వరలో లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో చందోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, మండల నాయకులు మీరా, అన్వార్, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

కొల్లూరు: నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కొల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈనెల 27 వ తేదీ నుండి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాదయాత్ర నిర్వహించారు. సోమవారం కొల్లూరు లాక్ సెంటర్ నుండి వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్దకు ఐదు కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా కొల్లూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కొల్లూరు మాజీ ఎంపీపీ కనకాల మధుసూదన్ ప్రసాద్ కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైనాన్ని మురలీకృష్ణ వేమూరు మాజీ ఎమ్మెల్యే బొమ్మనేని వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.